క్లుప్తంగా

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు విద్యార్థుల ఎంపిక


రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

చివ్వెంల(సూర్యాపేట) : మండలంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పుండరికచారి బుధవారం తెలిపారు. అక్టోబర్ 29న భువనగిరిలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి అండర్–14 జూడో పోటీల్లో పాఠశాలకు చెందిన 7వతరగతి విద్యార్థి సీహెచ్ వరుణ్, తొమ్మిది తరగతి విద్యార్థి బి.ఉమేష్ ప్రతిభ కనబర్చినందుగాను సెలక్టర్లు రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. వారు నవంబర్ 1నుంచి 3వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు యాదయ్య, రహేమతుల్లా, బాలులు అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం


ధాన్యం కాంటాలు వేయిస్తున్న నిర్వాహకులు

సాక్షి ఎఫెక్ట్..

అర్వపల్లి : మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం వ్యవసాయ సబ్‌మార్కెట్ యార్డు ధాన్యంతో నిండిపోవడం, కొనుగోళ్లు ప్రారంభంకాకపోవడంతో సాక్షిలో ‘జాజిరెడ్డిగూడెం సబ్ మార్కెట్‌యార్డు ఫుల్’అనే శీర్షికన కథనం ప్రచురితం అయ్యింది. కథనానికి స్పందించిన అధికారులు బుధవారం వెంటనే కొనుగోళ్లను ప్రారంభించారు. గోపాలకృష్ణ మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టారు. కొనుగోళ్లను వెంటనే ముమ్మరం చేయనున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు లొడంగి నాగరాజు, వడకాల ఆజాద్, కోశాధికారి గట్టిగొర్ల లింగమల్లు తెలిపారు.

ఎమ్మెల్యే టికెట్ మాదిగలకే కేటాయించాలి

నాగారం : తుంగతుర్తి ఎమ్మెల్యే టికెట్‌ను అన్ని పార్టీలు మాదిగలకే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాదిగలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థికే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలన్నారు. ఇతరులకు టికెట్ ఇస్తే మాదిగలు అణచివేతకు గురవుతున్నారని అన్నారు. ప్రధాన పార్టీలు మాదిగలకు టికెట్ ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించకతప్పదన్నారు. మాదిగలంతా ఐక్యంగా ఉండి ఏ పార్టీ నుంచి అయితే మాదిగ అభ్యర్థికి టికెట్ ఇస్తారో వారికి ఓట్లు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఆయనతో పాటు కందె ప్రవీణ్, కళ్యాణ్, బొజ్జ దిలీప్, కందె వినయ్ తదితరులు ఉన్నారు.

రథయాత్రకు సహాయ సహకారాలు అందించాలి

భానుపురి (సూర్యాపేట) : హిందూ సంఘటన కోసం వామనాశ్రమ మహా స్వామీజీ చేపట్టే దేశవ్యాప్త శంకర రథయాత్రకు ప్రతిఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వైశ్య గురుసేవా సమితి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ఈగా దయాకర్ గుప్త కోరారు. శంకర రథయాత్ర కోసం ఢిల్లీలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కేంద్రం నుంచి వెళ్లిన ప్రతినిధుల బృందం వైశ్య ఫెడరేషన్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వైశ్యగురు మఠం హల్దిపూర్ కోశాధికారి సందీప్‌కానేకర్, వైశ్యగురు సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలి


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ ధారాసింగ్

ఆత్మకూర్ (ఎస్) : జాతీయ స్థాయిలో రేపు (శుక్రవారం) జరిగే సీస్ సర్వే పరీక్షను మండల వ్యాప్తంగా ప్రశాంతంగా నిర్వహించాలని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో హెచ్‌ఎంలకు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీస్ సర్వే పరీక్షలో అన్ని రాష్ట్రాలు, కేంద్రం పాలిత ప్రాంతాల విద్యార్థులు పాల్గొంటారని, మండలం నుంచి 20పాఠశాలలను ఈ సర్వేకు ఎంపిక చేశామన్నారు. 3, 6, 9వ తరగతి నుంచి 584మంది విద్యార్థులు పరీక్ష రాసి సర్వేలో పాల్గొననున్నట్లు, ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల విద్యా సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు ఏమేరకు ఉన్నాయో విశ్లేషించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శంకర్ నాయక్, వెంకటయ్య, శ్రీదేవి, రంగాచారి, లక్ష్మీనారాయణ, హెచ్‌ఎంలు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి


తుంగతుర్తిలో సూచనలు చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి


అర్వపల్లి : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఏఓ, మండల అధికారులు

తుంగతుర్తి : ఈనెల 3నుంచి జరిగే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్లలతో, పోలీసులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుశాఖ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రవి, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, సీఐలు బ్రహ్మమురారీ, శివకుమార్, డీటీ హరిశ్చంద్రప్రసాద్, ఆయా మండలాల తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష

వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో 326పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పార్టీలు సహకరించాలన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచారాన్ని ఉదయం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, డీటీ హరిశ్చంద్రప్రసాద్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కేంద్రాల్లో వసతుల కల్పనకు చర్యలు

అర్వపల్లి : పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని 32పోలింగ్ కేంద్రాలలో ఫర్నీచర్, విద్యుత్, నీటివసతి కల్పన, ర్యాంపుల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్లు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ ఆర్.శశిధర్‌రెడ్డి, పీఆర్ ఏఈఈ అశోక్, కార్యదర్శి నాగయ్య, రామలింగయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

నూతనకల్ : పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సెక్టార్ అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులతో పాటు విద్యుత్, మంచినీటి సౌకర్యాన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టి పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, కార్యదర్శులు, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి


సూర్యాపేట : 14వ వార్డులో ప్రచారం చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత

సూర్యాపేట : అభివృద్ధిని చూసి ఆశీర్వదిచాలని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీష్‌రెడ్డిని హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునిత కోరారు. బుధవారం పట్టణంలోని 14వ వార్డు వినాయకనగర్, కృష్ణకాలనీలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సర్కారు చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని వివరించారు. మరోసారి ఆశీర్వదిస్తే సూర్యాపేటను మెట్రో నగరానికి దీటుగా మంత్రి జగదీష్‌రెడ్డి అభివృద్ధి చేయడం ఖాయమన్నారు. ఆమె వెంట పలువురు పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవాలి

సూర్యాపేట రూరల్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత మంత్రి జగదీష్‌రెడ్డికి గ్రామప్రజలు అండగా నిలచి హ్యాట్రిక్ విజయంలో భాగస్వామ్యం కావాలని జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాసరబాదలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు రేణుకనరేష్, ఎంపీటీసీ బంటు నాగమ్మసైదులు, శంకరమద్ది రమణారెడ్డి, రాచకొండ నాగరాజు, బంటు చందు, శ్రవణ్, మహేష్, వెంకన్న, సతీష్, శంకర్, సైదులు, సుధాకర్, రమేష్, గోపయ్య పాల్గొన్నారు.

బీజేపీకి ఆకర్షితులై పార్టీలో చేరికలు


బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : బీజేపీకి ఆకర్షితులై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారని, సూర్యాపేటలో బీజేపీ గెలుపు ఖాయమని నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలో ఆత్మకూర్(ఎస్) మండలం మంగలితండా గ్రామ ఉపసర్పంచ్ లునావత్ చందు, తుమ్మల పెన్‌పహాడ్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ ధరావత్ నాధం, పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, సూర్యాపేట పట్టణానికి చెందిన 18వ వార్డుకు చెందిన పలువురు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజవర్గ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో విసిగిపోయారని అన్నారు. కార్యక్రమంలో ఓర్సు వీరబాబు బుధవారం తిరిగి బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆబిద్, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మధరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్‌గౌడ్, మండల అధ్యక్షులు వెన్న శశిధర్‌రెడ్డి, ఆరూరి శివ, వాంకుడోత్ శ్రీనివాస్ నాయక్, షేక్ సలీంపాషా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలి

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి : నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి మూడోసారి గెలిపించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేంధర్‌రావుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పులుసు యాదగిరి, లింగయ్య, శ్రీనివాస్, భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

మద్దిరాల : ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపునకు సైనికుడిలా పనిచేయాలని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, ఆకుల ఉప్పలయ్య, గుడ్ల వెంకన్న, సాహెభూషణ్, రావుల వెంకన్న, వడ్డాణం మధుసూదన్, సూరినేని తిరుమలరావు, ఉమామహేశ్వర్, ఏలేటి మల్లారెడ్డి, చంద్రమౌళి, మల్లు కళింగారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఎమ్మెల్యే అభ్యర్థిగా లింగయ్య


సుంచు లింగయ్య

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల గ్రామానికి చెందిన సుంచు లింగయ్యను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. 20సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ జాతీయ అధ్యక్షుడు రాందాస్ బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

సీపీఐలో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పట్టణంలోని రాజీవ్‌నగర్ 22వ వార్డుకు చెందిన 30 కుటుంబాలు బుధవారం సీపీఐ నాయకుడు పెండ్ర కృష్ణ నేతృత్వంలో పార్టీ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు సమక్షంలో సీపీఐలో చేరారు. చేరిన వారికి వారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేదల సమస్యలపై అనునిత్యం పోరాడే పార్టీ సీపీఐ అని, నిరంతరం ప్రభుత్వాలపై పోరాటం చేస్తూ కార్మిక, కర్షకులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చామల అశోక్‌కుమార్, గుగులోతు రాజారాం, నిమ్మల ప్రభాకర్, బూర సైదులు బూర మురళి పాల్గొన్నారు.

ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయాలి

నాగారం : ఎస్సీ వర్గీకరణపై చిత్తశుద్ధి లేని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులను ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రతి దళిత కుటుంబం నిలదీయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు పేరాల గోపి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతోనే దళిత ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా దళితులను మోసం చేసిన మూడు పార్టీ నాయకులకు ఓట్ల ప్రచారంలో నిలదీసి దళితులు తమ ఐక్యతను చాటుకోవాలన్నారు. ఆయన వెంట విద్యార్థి సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం


అర్వపల్లి : ప్రచారంలో పాల్గొన్న రామచంద్రయ్య

అర్వపల్లి : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తుంగతుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురంతో పాటు ఆయా తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్, కోకన్వీనర్లు కాపా రవికుమార్, కూరాకుల వెంకన్న, మల్లెపాక సాయిబాబా, ఎం. యాదగిరి, దీనదయాళ్, కడియం కల్యాణ్‌చందర్, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, మారపాక రాములు, జిన్న అశ్విన్, నల్లగుంట్ల నరేష్, బైరబోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన బీజేపీకే సాధ్యం

తిరుమలగిరి (తుంగతుర్తి) : అవినీతి రహిత పాలన బీజేపీకే సాధ్యమని, అందుకే బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వై.దీన్‌దయాళ్, మల్లెపాక సాయిబాబా, ఎం.యాదగిరి, పట్టణ శాఖ అధ్యక్షుడు హన్మంతుయాదవ్, సుభాష్‌రెడ్డి, జ్యోతి, వెంకన్న పాల్గొన్నారు.

ఉద్రిక్తత నడుమ బీఎస్పీలో చేరిన సర్పంచ్


సర్పంచ్ మల్లయ్యయాదవ్‌కు కండువా కప్పి బీఎస్పీలోకి ఆహ్వానిస్తున్న వట్టె జానయ్యయాదవ్

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని పాతర్లపహాడ్ గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు కేశబోయిన మల్లయ్యయాదవ్ బీఎస్పీలో చేరిక ఉద్రిక్తతలకు దారి తీసింది. యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ మల్లయ్య మూడురోజులుగా బీఎస్పీలో చేరేందుకు అనుచరులతో సమావేశాలు, బీఎస్పీ నాయకులతో మంతనాలు జరిపారు. చివరకు బుధవారం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ సమక్షంలో పాతర్లపహాడ్‌లో బీఎస్పీలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్‌ను బుజ్జగించేందుకు జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, బత్తుల ప్రసాద్ తదితరులు గ్రామానికి వెళ్లారు. సర్పంచ్‌తో చర్చలు జరిపే క్రమంలోనే బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ అనుచరులతో కలిసి అక్కడికి చేరుకోవడంతో మల్లయ్యయాదవ్‌ను అక్కడి నుంచి సూర్యాపేటకు తరలించేందుకు ప్రయత్నం చేశారు. ఈ సమయంలో బీఎస్పీ నాయకులు అడ్డుకోవడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు బీఆర్ఎస్ నాయకులు గ్రామం నుంచి వెళ్లిపోవడంతో సర్పంచ్ మల్లయ్యయాదవ్ అనుచరులతో కలిసి బీఎస్పీలో చేరారు. కార్యక్రమంలో ఇస్తాళపురం ఎంపీటీసీ చెరుకు ఇందిర, నాయకులు గాదగోని భిక్షపతి, కట్ట అజయ్, పబ్బతి కృష్ణ, కుంచం కృష్ణ, పాండవుల సురేష్, ఆరేంపుల వంశీరాజు, బొలక మధు, పబ్బతి సైదులు, గణేష్ పాల్గొన్నారు.

కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని రత్యాతండా గ్రామ వార్డు సభ్యురాలు జమ్ము అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహాన్ని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

బహుజనులంతా ఏకం కావాలి

పెన్‌పహాడ్ : బహుజనులంతా ఏకమై తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనాజిపురంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రెడ్ల పాలనలో ఎస్సీ, బీసీ, ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మట్టపల్లి ఉమతో పాటు వివిధ పార్టీల నాయకులు బీఎస్పీ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆవుల అంజయ్య, మాజీ ఎంపీటీసీ మట్టపల్లి ఉమా, మట్టపల్లి శ్రీనివాస్, బీంపంగి నాగరాజు, మల్లయ్య, చాంద్‌పాషా, లక్కపాక సైదులు, నకిరేకంటి వెంకన్న, లింగయ్య, కిరణ్ పాల్గొన్నారు.

దేశంలో, రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోంది


తుంగతుర్తిలో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

తుంగతుర్తి : దేశంలో, రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోందని, అవినీతి పాలనలకు ప్రజలు చరమగీతం పాడాలని సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తెల్ల శ్రావణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సేవాదళ్ యంగ్ బి గ్రేడ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా గంగాధరి శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులను ఎన్నుకొని, వారికి నియామక పత్రాలు అందజేశారు. సమావేశంలో సేవాదళ్ యంగ్ బిగ్రేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, నాగిరెడ్డి, కొండరాజు, పెద్దబోయిన అజయ్, ఉప్పుల రాంబాబు, హుస్సేన్, ఎండీ అబ్దుల్, సిద్ధిక్, షేక్ అక్బర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సేవాదళ్ బ్రిగేడ్‌గా సైదులు నియామకం

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పులుసు సైదులుగౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యూత్ బ్రిగేడ్ మండల అధ్యక్షుడిగా నియమితులైనట్లు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జెల్లా శ్రావణ్‌కుమార్ తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


మండల కేంద్రంలో కవాత్ నిర్వహిస్తున్న పోలీసులు

నూతనకల్ : ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పోలీస్ కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాల : ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఏ.రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైనా కుక్కడం, గుమ్మడవెల్లి గ్రామాల్లో సీఆర్పీఎఫ్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, పోలీసు, సీఆర్పీఎఫ్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం


మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సంఘం నాయకులు

భానుపురి (సూర్యాపేట) : దేశంలో, రాష్ట్రంలో బీజేపీతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమళ్ల నర్సింహ అన్నారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని డిక్లరేషన్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ దళితులను, గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడంతో పాటు తెలంగాణలో 37 మందిలో 20 మంది బీసీ అభ్యర్థులను ప్రకటించడం బీసీలపై ఆ పార్టీకి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీజేపీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించాలని, సూర్యాపేటలో సంకినేని వెంకటేశ్వర్‌రావు గెలుపునకు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మట్ట రమేష్‌యాదవ్, జిల్లా నాయకులు భాస్కర్, లింగయ్యయాదవ్, వాసుదేవ్, సైదులుగౌడ్, విజయకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, నాగేందర్, గంగాధర జానకిరాములు, వర్కాల సైదులు, పగిళ్ల వెంకన్న, నరేందర్, కేతం వెంకటేశ్వర్లు, తండు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా బహుజన వర్గాలే


సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : కార్మికులంతా బహుజన వర్గాలేనని, వారంతా బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని బహుజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జీడి వెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన బహుజన కార్మిక సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ కార్మికులు బతుకులు మారడం లేదని, వెట్టిచాకిరి విముక్తి కలగడం లేదన్నారు. బహుజనులంతా తమ ఓటును ఇతరులకు వేయకుండా రాజ్యం కోసం వేసుకోవాలన్నారు. నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా నిలబడిన బహుజనుల బిడ్డ వట్టె జానయ్యయాదవ్‌కు కార్మికుల పక్షాన అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఇంద్రకంటి కవిత, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొండ భీమయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి స్టాలిన్‌అంబేద్కర్, నియోజకవర్గ అధ్యక్షుడు నకిరేకంటి వెంకన్న, టౌన్ అధ్యక్షుడు గట్టు గోపి, కార్మిక సంఘం నాయకులు చింత లింగయ్య, చెర్కుపల్లి మధు, దాసరి నగేష్, మబ్బు నాగరాజు, వెంకన్న, రాములు పాల్గొన్నారు.

పలువురికి డాక్టరేట్ పట్టాలు


డాక్టరేట్లు పొందిన అరుణ్‌జంజాల్, మేరీగోమదికలు


డాక్టరేట్ అందుకుంటున్న చాగంటి రాములు


డాక్టరేట్ అందుకుంటున్న మెంతబోయిన సైదులు

సూర్యాపేట : పట్టణానికి చెందిన పెద్దపంగు అరుణ్‌జంజాల్, పెద్దపంగు మేరీగోమదికలు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్లు పొందారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 83వ కన్వకేషన్‌లో రాష్ట గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ సమక్షంలో వీసీ రవీందర్ చేతుల మీదుగా వారు డాక్టరేట్ పట్టాలు అందుకున్నారు. అరుణ్‌జంజాల్ శిక్షణా కార్యక్రమాల ద్వారా మానవ వనరుల నిర్వహణ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ – పంచాయతీరాజ్ సామాజిక శాస్త్ర అధ్యయనం) ప్రొఫెసర్ డాక్టర్ పుష్పామేరీ ఆధ్వర్యంలో పరిశోధనలు చేశారు. అలాగే మేరీగోమదికలు కెమిస్ట్రీ విభాగంలో చేసిన పరిశోధనలకు గాను డాక్టరేటు పొందారు.

రాములుకు డాక్టరేట్..

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన చాగంటి రాములు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ పట్టా పొందారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన 83వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై, వైస్ చాన్సలర్ రవీందర్ చేతుల మీదుగా పట్టా అందుకున్నట్లు బుధవారం రాములు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు.


కొత్తగూడెం వాసికి..

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మెంతబోయిన సైదులు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాడు. ఆయన తెలుగు విభాగంలో ‘నల్లగొండ జిల్లా నవలా సాహిత్యం ఒక పరిశీలన’ అనే అంశంపై అధ్యయనం చేసినందుకు గాను బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టరేట్ పొందిన సైదులుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

కాళేశ్వరంతో సస్యశ్యామలం

అర్వపల్లి : కాళేశ్వరం జలాలతో తుంగతుర్తి నియోజకవర్గం సస్యశ్యామలంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని జ్యోతులనగర్‌లో కిశోర్‌ను గెలిపించాలని బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కందుల దశరథరామారావు, ఈదునూరి సంతోష్, లింగమూర్తి, కర్ణాకర్‌రెడ్డి, రమేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన


కరపత్రాలు విడుదల చేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

సూర్యాపేటటౌన్ : సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ సుంకరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాలలో సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనవసరమైన ఆన్‌లైన్ యాప్‌ల లింక్‌లపై క్లిక్‌చేసి మోసపోవద్దన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు ఫోన్ చేస్తే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, సైబర్‌క్రైం ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సిబ్బంది మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.